క్లుప్తంగా

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న దెంకాడ ఏపీజీవీబీ మేనేజర్ కొండబాబు

దెంకాడ: గ్రామీణ వికాస్ బ్యాంక్ ద్వారా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని స్థానిక ఏపీజీవీబీ మేనేజర్ పి. కొండబాబు కోరారు. దెంకాడ గ్రామంలో నాబార్డ్ సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యతపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీఎం కొండబాబు మాట్లాడుతూ, రైతులు, డ్వాక్రా సంఘాల మహిళలు రుణాలు తీసుకుని వాటిని సద్వినియోగం చేసుకుని, ఉన్నత స్థితికి ఎదగాలన్నారు. ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి పథకం, ప్రధానమంత్రి అటల్ పెన్షన్ యోజన పథకంపై అవ గాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల పట్ల బ్యాంక్ ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని, ఫోన్ ద్వారా ఎలాంటి సమాచారాన్ని ఇవ్వరాదని సూచించారు. అవగాహన కోసం మ్యా జిక్ షో, జానపద గీతాలు, హాస్యలహరి, తదితర అంశాలపై కళాజాతా నిర్వహించారు. కార్యక్రమంలో బ్యాంక్‌మిత్ర సూర్యచంద్రరా వు, రైతులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

ఉత్సవాలతో మతసామరస్యం పెంపు



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బద్దుకొండ ప్రదీప్‌నాయుడు,తదితరులు

నెల్లిమర్ల: ఉత్సవాలతో మత సామరస్యం పెంపొందుతుందని నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని అన్నారు. నగర పంచాయతీ పరిధి అలబానవీధిలో నగర పంచాయతీ వైస్ చైర్మన్ కారుకొండ వెంకటకృష్ణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అన్నవితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కుమారులు బద్దుకొండ మణిదీప్‌నాయుడు, ప్రదీప్‌నాయుడుతో కలిసి వెళ్లి ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చిక్కాల సంతోష్‌కుమార్, మైపాడ ప్రసాద్, జేసీఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, బూత్ కన్వీనర్ హరీష్, చిక్కాల రవి, బూర సత్తిబాబు, కన్నారావు, తదితరులుపాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై సూర్యకుమారి

భోగాపురం: మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని స్థానిక ఎస్సై సూర్యకుమారి సూచించారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు ఎక్కువగా మద్యం, గంజాయి, కొకైన్, డ్రగ్స్ వంటి వ్యాసనాలకు బానిసలై తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారన్నారు. ఎవరైనా బాలికలు, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే పోలీసులు దృష్టికి తీసుకురావాలన్నారు. చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తదానం



అరుదైన ఏ నెగిటివ్ రక్తాన్ని సేకరించి కుటుంబ సభ్యులకు అందిస్తున్న విజయనగరం యూత్ ఫౌండేషన్ సభ్యులు

విజయనగరం: అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తికి రక్తదానం చేసి సేవాతత్పరతను చాటుకుంది విజయనగరం యూత్ ఫౌండేషన్. వివరాల్లోకి వెళితే.. విజయనగరం జిల్లా బొబ్బిలికి చెందిన మొహమ్మద్ రజియా అనే పేషెంట్‌కి అత్యవసరంగా ఎ నెగిటివ్ రక్తం కావాల్సి ఉండగా... కుటుంబ సభ్యులు సామాజిక మాధ్యమాల ద్వారా విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షుడు షేక్ ఇల్తమాష్‌ను సంప్రదించారు. దీంతో ఫౌండేషన్ సభ్యులు స్థానిక కోట వద్ద గల విజయ బ్లడ్‌బ్యాంక్‌లో రక్తదానం చేసి బాధిత కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. కార్యక్రమంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ సభ్యులు అశోక్, సాయి, రాయల్ క్యాబ్స్ శరత్, రాము, రఘు, కళ్యాణ్, విజయ బ్లడ్‌బ్యాంక్ మేనేజర్ శివ పుణ్యమంతుల, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి జగన్ నాయకత్వం అవసరం..

- మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం
- సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా..
- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



సమావేశంలో మాట్లాడుతున్న కోలగట్ల వీరభద్రస్వామి



హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు

విజయనగరం: రాష్ట్రం సంపూర్ణంగా అభివృద్ధి చెందాలంటే జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి కావాలని విజయనగరం ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆకాంక్షించారు. మరోసారి అధికారంలోకి వస్తే విజయనగరాన్ని సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. గురువారం స్థానిక సుజాత కన్వెన్షన్ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ క్లస్టర్ స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 'ఎందుకు ఆంధ్రాకి జగనే కావాలి', జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వెళ్తున్న సందర్భంలో ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించామన్నారు. తాము ఇచ్చిన హామీల్లో ఎక్కడైనా పనులు పూర్తి కాకపోతే చెప్పాలని.. వెంటనే పూర్తి చేస్తామని తెలిపారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు ప్రజల్లో గౌరవం పెంచేలా మన పాలన ఉందన్నారు. నగరంలో గతంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉండేదని, ఈ నాలుగేళ్లలో నీటి ఎద్దడి అనేదే లేకుండా చేశామన్నారు. ముందస్తుగా తీసుకున్న ప్రత్యామ్నాయ చర్యల వల్లే వేసవిలో సైతం ఎక్కడా ఇబ్బంది రాలేదని చెప్పారు. గతంలో టీడీపీ పాలనను, ప్రస్తుత జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రతిఒక్కరూ బేరీజు వేసుకోవాలని కోరారు. డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని చెప్పిన చంద్రబాబు మహిళలను వంచించారని.. మహాలక్ష్మి పథకమని చెప్పి ఎవరికీ లబ్ధి కలిగించలేదని.. రైతు రుణమాఫీ అని చెప్పి రైతాంగాన్ని మోసం చేశారని గుర్తు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేస్తామన్న చంద్రబాబు ఆయన హయాంలో ఒక్క అర్బన్ సెంటర్‌నైనా తెచ్చారా? అని ప్రశ్నించారు. తన హయాంలోనే గతంలో విజయనగరానికి ఆరు అర్బన్ హెల్త్ సెంటర్లు వచ్చాయని, మరలా ఇప్పుడు జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత మరో ఏడు కేంద్రాలు మంజూరయ్యాయని తెలిపారు. గతంలో చంద్రబాబు హయాంలో ప్రతి పనికీ టీడీపీ నాయకులు డబ్బులు డిమాండ్ చేశారన్నారు. జన్మభూమి కమిటీ సభ్యులు ప్రజలను పీడించారని.. అందుకే 2019 ఎన్నికల్లో ప్రజలు టీడీపీ నాయకులకు గట్టిగా బుద్ధి చెప్పారని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. చేయూత, రుణమాఫీ, అమ్మఒడి, పెన్షన్లు, ఉచిత విద్య వంటి పథకాలు అన్ని వర్గాలకూ మేలు చేశాయని చెప్పారు. జిల్లాకు వైద్య కళాశాల వచ్చిందని.. ఒక్క విజయనగరం నియోజకవర్గంలోనే 13 ఆర్‌బీకేలు, వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. అందుకే ఆంధ్రాకి జగనే ఎందుకు కావాలో మన గర్వంగా చెప్పగలమన్నారు. ప్రస్తుతం చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ఈ నెల 11 నుంచి ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న నాయకత్వమే ఎందుకు కావాలో ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో క్లస్టర్ అధ్యక్షులు, జోనల్ ఇన్‌చార్జ్‌లు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

జగన్ విజయాన్ని ఆపలేరు..

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

భోగాపురం: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, దత్తపుత్రుడు పవన్ ఎంతమంది కలిసి వచ్చి ఎన్ని పన్నాగాలు పన్నినా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డి విజయాన్ని అడ్డుకోలేరని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని సవరవల్లి పంచాయతీ పరిధిలో 83 లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు లబ్ధిదారులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సవరవిల్లి పంచాయతీలో సుమారు రూ1.80 కోట్లు వెచ్చించి ప్రభుత్వం భూములను కొనుగోలు చేసి 224 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిందన్నారు. తాజాగా మరో 83 మంది లబ్దిదారులను గుర్తించి పట్టాలు మంజూరు చేయడం ఆనందంగా ఉందని చెప్పారు. టీడీపీ ప్రభుత్వ హయంలో విమానాశ్రయ నిర్మాణంలో భాగంగా గృహాలు కోల్పోయిన నిర్వాసితులకు లింగాలవలస కొండపై ఎటువంటి మౌలిక సదుపాయాలు సమకూర్చకుండా స్థలాలను కేటాయించిదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విమానాశ్రయ నిర్వాసిత కాలనీల్లో విశాలవంతమైన సీసీ రోడ్లు, కాలువలు, తాగునీరు, పాఠశాలలు, శ్మశానవాటికలు, విద్యుత్ వంటి సకల సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు పవన్‌కల్యాణ్ తప్పుడు ప్రచారాలు చేస్తూ యువతను రెచ్చగొడుతున్నారన్నారు. ఈ విషయాలన్నీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత జగనన్నదేనని.. ఎంతమంది కలిసి వచ్చినా జగనన్న విజయాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ దంతులూరి రావాడబాబు, సర్పంచ్ ఉప్పాడ విజయభాస్కరరెడ్డి, పడాల శ్రీనివాసరావు, పడాల భాను, ఎంపీటీసీ సభ్యుడు పట్నా తాతయ్యలు, తహసీల్దార్ చింత బంగార్రాజు, ఈఓపీఆర్‌డీ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

రుణాల మంజూరు వేగవంతం

- కార్పొరేషన్ కమిషనర్ రెడ్డి శ్రీరాములనాయుడు



సారిపల్లిలోని టిడ్కో గృహ సముదాయాలను పరిశీలిస్తున్న కమిషనర్, ఇతర అధికారులు

విజయనగరం: టిడ్కో గృహ లబ్ధిదారులకు రుణాలను త్వరితగతిన మంజూరు చేయాలని బ్యాంక్ అధికారులకు విజయనగరం కార్పొరేషన్ కమిషనర్ ఆర్. శ్రీరాములనాయుడు సూచించారు. ఈ మేరకు సారిపల్లిలోని టిడ్కో గృహ సముదాయాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అనంతరం కమిషనర్ ఆర్. శ్రీరాములనాయుడు మాట్లాడుతూ, టిడ్కో గృహ లబ్ధిదారులకు రుణాలు త్వరితగతిన మంజూరు చేస్తే... వారు ప్రభుత్వానికి డబ్బు చెల్లించి గృహ ప్రవేశాలకు ముందుకు వస్తారన్నారు. కార్యక్రమంలో మెప్మా పీడీ సుధాకరరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్, టిడ్కో ఈఈ జ్యోతి, సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

నగర అభివృద్ధే లక్ష్యం

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి
- రూ.1.50 కోట్లతో రామారాయుడు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



రామారాయుడు రోడ్డు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: కార్పొరేషన్ హోదా దక్కించుకున్న విజయనగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని మహారాజా కళాశాల జంక్షన్ నుంచి ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్‌కు వెళ్లే రామారాయుడు రోడ్డు నిర్మాణ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూ.1.50 కోట్లతో రోడ్డు నిర్మించనున్నట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా విజయనగరంలో రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయపాన్నారు. పైడితల్లి జాతర సమయానికి మెజార్టీ రోడ్లను పూర్తిచేసేలా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు మాట్లాడుతూ.. నగరవాసులు, వ్యాపార మార్గానికి ప్రధాన రహదారైన రామారాయుడు రోడ్డు పనులకు శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికే నగరంలో ప్రధాన రహదారులన్నీ కొత్త రూపును సంతరించుకుంటున్నాయన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రత్యేక దృష్టితో ప్రధాన రహదారులను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు రహదారుల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కాపుగంటి ప్రకాష్ మాట్లాడుతూ, తాము కోరిన వెంటనే అభివృద్ధి పనులకు సుముఖత వ్యక్తం చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అభినందనీయులన్నారు. కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయాయాదవ్, కమిషనర్ ఆర్. శ్రీరాములనాయుడు, విద్యార్థి విభాగం అధ్యక్షుడు కేదారశెట్టి లక్ష్మణమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు కుమ్మరిగంటి శ్రీనివాసరావు, యడ్ల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



పౌష్టికాహార ప్రదర్శనను తిలకిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

నెల్లిమర్ల రూరల్: ప్రభుత్వ లక్ష్యంలో అంగన్‌వాడీ సిబ్బంది భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు సూచించారు. మండలంలోని చంద్రంపేటలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గర్భిణులు, చిన్నారులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తోందన్నారు. వైద్యారోగ్య సిబ్బంది నిత్యం కేంద్రాలను సందర్శించి చిన్నారులు, గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని క్రమం తప్పకుండా పరీక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ, టూరిజం బోర్డు రాష్ట్ర డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, సూపర్‌వైజర్ ఆల్తి జ్యోతి, సర్పంచ్ కర్రోతు అప్పలకొండ, వాల్లే లక్ష్మి, నేతలు వెంకటరమణ, అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్ రద్దు చేయాలి



విజయకుమారికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు

విజయనగరం ఫోర్ట్: అంగన్‌వాడీ కేంద్రంలోని గర్భిణులు, బాలింతలకు సంబంధించి అక్టోబర్ ఒకటి నుంచి అమలు చేస్తున్న ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్‌ను రద్దు చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఐసీడీఎస్ స్పెషల్ ఆఫీసర్ కె. విజయకుమారిని గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, సిబ్బందికి ఇచ్చిన సెల్‌ఫోన్లు సక్రమంగా పనిచేయకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అధికారులు స్పందించి యాప్‌ను రద్దు చేయాలన్నారు. పైడిరాజు, అనసూయ, లక్ష్మి, ప్రభావతి పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష చారిత్రాత్మకం

- నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



విజయనగరం రూరల్: రోగికి కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ అప్పలనాయుడు



విజయనగరం రూరల్: స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ అప్పలనాయుడు



నెల్లిమర్ల రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష మందుల కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

నెల్లిమర్ల రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చారిత్రాత్మకమని, ఆరోగ్య రంగంలో విప్లవాత్మకమైనదిగా నిలుస్తోందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని చంద్రంపేటలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక మెడికల్ క్యాంప్‌ను గురువారం ఆయన సందర్శించారు. అక్కడి వైద్యులతో మాట్లాడి ఆరోగ్య సురక్ష ద్వారా అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించి రోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ... జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి ఒక్కరికీ ఆరోగ్య భరోసా లభిస్తుందన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో సీఎం జగనన్న ఈ బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, నిపుణులైన వైద్యులతో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రస్తుత సమాజంలో మానవ జీవితానికి విద్య, వైద్యం అత్యంత కీలకంగా మారిందని తెలిపారు. ఈ నేపథ్యంలో విద్య, వైద్య రంగాలకు సీఎం జగనన్న అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందిస్తూ లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. సచివాలయాల వారీగా జరుగుతున్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. అనంతరం రోగులకు మందుల కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ, టూరిజం బోర్డు రాష్ట్ర డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, సర్పంచ్ కర్రోతు అప్పలకొండ, వాల్లే లక్ష్మి, నేతలు వెంకటరమణ, అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ వైద్యం...

విజయనగరం రూరల్: ఇంటింటికీ ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 'జగనన్న ఆరోగ్య సురక్ష' పథకాన్ని అమలు చేస్తున్నారని విజయనగరం ఎంపీపీ మామిడి అప్పలనాయుడు అన్నారు. మండలంలోని దుప్పాడ గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ అప్పలనాయుడు వైద్య శిబిరం వద్ద ఏర్పాటు చేసిన ఓపీ, వైద్య పరీక్షలు, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటైన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకే అందజేస్తున్నారన్నారు. అలాగే గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి గ్రామాల్లోనే 540కి పైగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో వైఎస్సార్ వెల్‌నెస్ కేంద్రాలను ఏర్పాటు చేసి 24 గంటలు వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నారన్నారు. ఈక్రమంలోనే ఇంటి వద్దనే వైద్య సేవలు అందేలా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ 162 రకాల మందులు, అవసరమైన వారికి 18 రకాల శస్త్ర చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జొన్నవలస పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్ల త్రినాథ్, సర్పంచ్ కె.లక్ష్మి, ఉప సర్పంచ్ బద్రి బుజ్జి, ఈఓపీఆర్డీ డి.తిరుపతినాయుడు, రాకోడు పీహెచ్‌సీ వైద్యుడు ఎం.జగదీష్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కరుమజ్జి రాములప్పుడు, పంచాయతీ కార్యదర్శి టి.వెంకటరావు, మండల శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి..

దెంకాడ: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కోరారు. మండలంలోని బొడ్డవలసలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి, వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ, గ్రామాల్లోనే ప్రజలకు వైద్యసేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, తహసీల్దార్ పి.ఆదిలక్ష్మి, ఎంపీడీఓ స్వరూపారాణి, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎర్ర శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్ సారిక గౌరి, డాక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ శిబిరాన్ని కలెక్టర్ నాగలక్ష్మి సందర్శించి వైద్య సేవలపై ఆరా తీశారు. ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, హెల్త్ ప్రొఫైల్‌లో వివరాలు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.



దెంకాడ: అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి



భోగాపురం: చేపలకంచేరులో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి

ప్రజారోగ్యానికి పెద్దపీట

భోగాపురం: ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని చేపలకంచేరులో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి ఇంటికీ వైద్య సేవలందించి, ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. వైద్య శిబిరంలో 328 మంది వైద్య సేవలు పొందగా.. 8 మంది ఆరోగ్యశ్రీకి నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అరజర్ల నరసింగరావు, శీరపు గురునాథరెడ్డి, ఎల్లారావు, డీబీ రెడ్డి, ఎంపీడీఓ అప్పలనాయుడు, తహసీల్దార్ బంగార్రాజు, పీహెచ్‌సీ వైద్యుడు తిరుపతి స్వామి, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



క్రీడాదుస్తులు అందుకున్న విద్యార్థినులతో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల, దాత కనకల కృష్ణ

విజయనగరం: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించినపుడే ఉజ్వల భవిష్యత్ సొంతం చేసుకోగలరని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. దాసన్నపేట ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో చదువుతున్న 25 మంది విద్యార్థినులకు వాలీబాల్ అసోసియేషన్ చీఫ్ పాట్రన్ కనకల కృష్ణ సమకూర్చిన క్రీడాదుస్తులను కోలగట్ల గురువారం అందజేశారు. క్రీడల్లో రాణించాలన్న ఉత్సుకత బాలికల్లో కలగడం శుభ పరిణామమన్నారు. అటువంటి క్రీడాకారులకు కనకల కృష్ణ లాంటి క్రీడాపోషకులు సహాయ, సహకారాలు అందించడం గర్వించదగ్గ విషయమన్నారు. క్రీడాకారులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు వాలీబాల్ అసోసియేషన్ ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.